తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
19 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :




### ఎంపిగా గెలిపిస్తే నిస్వార్థంగా

# ప్రజాసేవ చేస్తా

### ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్

**సదాశివపేట ఏప్రిల్ 18 జనం సాక్షి**

తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ పార్టీ తరపున నామినేషన్ వేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో తొలి నామినేషన్ వెయ్యడం సంతోషంగా ఉందని, ప్రజలు నిజాయితీగా ఓటు వేసి నన్ను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని ఆయన అన్నారు. మూడు ప్రధాన పార్టీల నాయకులను నమ్మొద్దని వారు సమాజాన్ని దోచుకునే దొంగలని మండి పడ్డారు. ప్రజలు ఓటు వేసేముందు ఒక్కసారి ఆలోచి దొంగలని, సమాజ ద్రోహులను గెలిపించొద్దని వారు సమాజానికి పట్టిన చీడ పురుగులని విమర్చించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపి అభ్యర్థి సందీప్ పాటిల్ పార్టీ జిల్లా నాయకులు సంతోష్ పాటిల్ కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు.

# కాషాయమమైన మహబూబ్ నగర్

# పురవీధులు

### నామినేషన్ దాఖలు చేసిన మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ







**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

భారీ జనసందోహం నడుమ ర్యాలీగా వెళ్లి గురువారం మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ నామినేషన్ దాఖలు చేశారు. డీకే అరుణ నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి వేలాదిగా బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహబూబ్ నగర్ కు తరలివచ్చారు. దీంతో మహబూబ్నగర్ జిల్లా కేంద్రం కాషాయ మయంగా మారింది. బంజారా నృత్యాలు, కళాకారుల ఆటపాటలు, పంజాబీ డోల్ వాయిద్యకారుల విన్యాసాలు, మిన్నంటి జై బీజేపీ, జైశ్రీరామ్ నినాదాలు, కార్యకర్తల కోలాహలంతో భారీ ర్యాలీ కొనసాగింది. బిజెపి కార్యకర్తలు అంతా కాషాయ రంగు కలిగిన తలపాగాలు ధరించిన తీరు ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ జన సందోహాన్ని చూసి బిజెపి కార్యకర్తల్లో నూతన ఉత్సాహం కనిపించింది. ఈ ర్యాలీలో బిజెపి, ఏబీవీపీ, బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

మిగతా5లో




### అబద్ధాలతో ప్రజలను

# మోసం చేసిన మోదీ

### కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
### టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పదేళ్లుగా ప్రధాని నరేంద్రమోదీ అబద్ధాలతో ప్రజలను మోసం చేశారని టీపీసీసీ ఆదివాసీ విభాగం చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లుపాటు అధికారంలో ఉన్న మోదీ గిరిజనుల, ఆదివాసీలకు ఉపయోగపడే ఒక చట్టం కూడా చేయలేదన్నారు. నరేంద్రమోదీ గిరిజన వ్యతిరేకి అని నిరూపితమైందన్నారు. పదేళ్ల పాలనలో బిజెపి ప్రభుత్వం చేప ట్టిన పథకాల చెప్పి ఓట్లు అడగితే అభ్యంతరం లేదని, రామా లయం నిర్మించాం అంటూ శ్రీరాముని పేరు వాడుకొని ఓట్లు వేయమని అడగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేవుని సైతం రాజకీయాలకు వాడుకోవడం దురదృష్ట కరమన్నారు. 5లో..

### నోటిఫికేషన్ విడుదల

# నామినేషన్లు ప్రారంభం

- మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలు
- బిజెపి కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు నామినేషన్ దాఖలు
- ఎవరి ధీమా వారిదే



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 18(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ ఎస్సీ రిజర్వుడ్ పార్లమెంట్ స్థానానికి బిజెపి పార్టీ అభ్యర్థి గా పోతుగంటి భరత్ ప్రసాద్ గురువారం రోజు మొదటి నామినేషన్ ను దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ కు పోతుగంటి భరత్ ప్రసాద్ తన నామినేషన్ పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లు రవి ఎమ్మెల్యేలతో కలిసి నామినేషన్ పత్రాన్ని కలెక్టర్ ఉదయ్ కుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రస్తుత నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు ఎంపి పోతుగంటి రాములు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావు, బిజెపి చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ జక్క రఘునందన్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు. 5లో..




### అక్రమ వెంచర్లపైన

# చర్యలు తీసుకోవాలి

### టిసిపిఐ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చారి

**సదాశివపేట ఏప్రిల్ 18 జనం సాక్షి :**

సదాశివపేట సంజీవని లేక్ సిటీ పేరుతో ఏర్పాటు చేసిన వెంచర్ పై చర్యలు తీసుకోవాలని టిసిపిఐ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చారీ అన్నారు. గురువారం సదాశివపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో బహుజన స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ డప్పు రాజుతో కలిసి టీసీపీఐ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చారీ మాట్లాడుతూ సదాశివపేటలో ఉబ చెరువు కింద సర్వే నంబర్ 399లో కట్ట మైసమ్మ గుడిని పూడిచివేస్తూ మినీ ట్యాంక్ బండ్ ను సైతం కూల్చి రోడ్డు వేసిన అధికారులు పట్టనట్లుగా వ్యవహరించడం చూస్తుంటే అధికారులు పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. ప్రభుత్వ అధికారులు మామూళ్లకు రాజకీయ వ్యక్తులకు తలొంగి గత ప్రభుత్వం ఆహ్లాదకరమైన ప్రజల కోసం ఏర్పాటుచేసిన మినీ ట్యాంక్ బండ్ ను సైతం కూల్చివేసిన వెంచర్ వేసిన అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కలెక్టర్ ఉన్నతాది కారులు స్పందించి అక్రమంగా నిర్మించిన వెంచర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 5లో..



## అంగరంగ వైభవంగా వేణుగోపాల స్వామి జాతర మహోత్సవం

**కృష్ణ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

మండలం కున్సి గ్రామంలో శ్రీ పంచమ సిద్ధి లింగ మహాస్వామి, క్షీరలింగేశ్వర మహాస్వామి,శ్రీ విజయరాజ్ తిలక్ సూరిశ్వర్, జి.మహారాజ్ స్వామివారి అధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి గురువారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అలాగే ప్రధాన అర్చకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శ్రద్ధ భక్తితో ప్రత్యేక పూజలో పాల్గొన్ని వేణుగోపాల స్వామిని దర్శించుకున్నారు. ప్రజలందరికీ స్వామి వారి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని రైతులు పండే పంటలు బాగా పండాలని, ఆరోగ్య ఐశ్వర్యములు నిండు నూరేళ్ళు, సుఖశాంతులతో ఉండాలని కోరారు. సాయంత్రం పాలుట్ల కార్యక్రమం నిర్వహించారు.



## నాగసానిపల్లి పాఠశాలను సందర్శించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేందర్ గౌడ్

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

మండల పరిధిలోని నాగసాని పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నాగేందర్ గౌడ్ సందర్శించారు. సమ్మేటివ్ టెస్ట్ పరీక్షలలో విద్యార్థులు వ్రాసే విధానాన్ని పరిశీలించారు. తదుపరి అదేవిధంగా ఎఫ్ఎల్ఎన్ రికార్డులను, ఉపాధ్యాయుల హాజరు హాజరు రిజిస్టర్‌ను, మధ్యాహ్నం భోజన రిజిస్టర్‌ను, తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు చిన్న రాములు, ప్రదీప్ కుమార్ ఉన్నారు.



## కోహెడ దేవాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక పూజలు

**కోహెడ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

కోహెడ మండల కేంద్రలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న పంచాహ్నిక వార్షిక కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు కళ్యాణం తర్వాత సాయంత్రం 7 గంటలకు జరిగిన స్థాళిపాకము, హెూమము తదితర పూజా కార్యక్రమంలోనూ, అలాగే పల్లకి సేవలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పింగిళి శ్రీనివాస్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ డా. కోహెడ ప్రసాదరావు శర్మ ఘనంగా స్వాగతం పలికి వేదోక్త ముగా ఆశీర్వచనములను అందించారు. స్వామివారి శేష వస్త్రము, ప్రసాదములను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయం యాజ్ఞీకులు వంగివరం శ్రవణ్ కుమారచార్యులు, పుష్పేంద్రనాథ మిశ్రా,గ్రామ నాయకులు యెలసాని దర్గా రెడ్డి, అర్షణపల్లి శ్రీనివాస్, గడ్డం వెంకటేష్ పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ముగిసిన నాగసానిపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని నిర్వహించినటువంటి నాగసానిపల్లి క్రికెట్ ప్రీమియర్ లీగ్ 1 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా గెలుపొందిన టీములకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ క్రికెట్ లీగ్‌కు ప్రదాత వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మొదటి బహుమతి 25000 రూపాయలు, రెండవ బహుమతి 20,000 శ్రీరంగాపూర్ సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, జిల్లెల ఆదిత్య రెడ్డి 15000 సహకారం అందించారు. ఎన్‌పిఎల్ విన్నర్ టీం సిఎస్ కింగ్స్, రన్నర్స్ టీం, విక్టరీ విరాట్, వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత క్రీడారంగంలో ముందుండాలని, ఏం రంగంలోనైనా పట్టుదల సాధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శివ నారాయణ, ఈశ్వరయ్య నాయుడు, ఆంజనేయులు, రాజు యాదవ్, గోవిందు, తిరుపతయ్య, ఆశన్న, శ్రీనివాసులు, కిరణ్, లోకేష్,



క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో శ్రీరామనవమి పురస్కరించుకుని తాటిపాముల గ్రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడీ మేగారెడ్డి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే టుడే మెగా రెడ్డి తాటిపాముల గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికడం జరిగినది. ఇట్టి కార్యక్రమం నిర్వహణ కోసము ఎమ్మెల్యే మెగా రెడ్డిగా ఒక లక్ష 40 వేల రూపాయలు కబడి పోటీలకు క్రికెట్కు మరియు మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి 30000 క్రికెట్ కోసం తాటిపాముల పి రాజా గౌడ్ 10,000 క్రికెట్ సీల్డ్‌ల కోసం సహకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి సాయి చరణ్ రెడ్డి లక్కుల సతీష్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ఈ కురుమన్న విజయ, సింగిల్ విండో డైరెక్టర్ వాసుదేవ రెడ, ఆశన్న,శేఖర్ ,రంజిత్, తెలుగు రాములు, తిరుపతిరెడ్డి ,రాములు ,రామచంద్రయ్య, తాటిపాముల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయండి

### కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు దూలం శ్రీనివాస్

**కోహెడ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

నేడు హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లోని శుభం గార్డెన్స్‌లో హుస్నాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం కలదు. మండలంలోని అన్ని గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరు కాగలరని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, హన్మకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే, హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిద్దిపేట డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అలాగే మాజీ ఎమ్మెల్యేలు ప్రవీణ్ రెడ్డి, ఆరేపల్లి మోహన్, కోడూరి సత్య నారాయణ గౌడ్, పురమల్ల శ్రీనివాస్, అలాగే వొడితెల ప్రణవ్, కేకే మహేందర్ రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయగలరని ఆయన కోరారు.




## కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షట్కార్ తరఫున నామినేషన్ దాఖలు

### ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేత

**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అభ్యర్థులు నామినేషన్ పత్రాలను గురువారం మొదటి రోజున జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కార్ తరఫున సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ తరపున ఒక్క సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు.




## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎన్ఎస్‌యుఐ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి

**కోహెడ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

మండలంలోని తీగలగుంటపల్లి గ్రామంలో ఎండ తీవ్రంత అధికంగా ఉండడంతో గ్రామ ప్రజలకు అలాగే రోడ్డుపై ప్రయాణించే వారికి దాహం తీర్చడానికి చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎన్ఎస్‌యుఐ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సనత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ కోహెడ మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, సభ్యులు కార్తీక్, ఆదిత్య, ప్రశాంత్, వివేక్, అంజి, కిషోర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల ప్రజా ప్రతినిధులు

**రాయికోడ్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**



కప్పాడు ప్రైవేటు ఫంక్షన్ హాల్ ఔరంగ నగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దండు నాగార్జున వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 25.74 లీటర్ల లిక్కర్ పట్టివేత

మక్తల్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)

టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 25.74 లీటర్ల లిక్కర్ పట్టుకున్న సంఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కటికే ఫయాజ్ అనే వ్యక్తి మక్తల్ నుండి గుడిగండ్లకు అక్రమంగా మద్యం తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు మక్తల్ శివారులో అతని వద్ద 15.97 లిక్కర్ వాటి విలువ 14,820 రూ. లిక్కర్ పట్టుకున్నట్లు తెలిపారు. అలాగే



బొందల కుంట గ్రామానికి చెందిన కుమ్మరి లక్ష్మణ్ అనే వ్యక్తి మక్తల్ నుండి బొందలకుంట గ్రామానికి మద్యం తరలిస్తుంటే మక్తల్ శివారులో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి అతని వద్ద నుండి 9.77 లీటర్లు. వాటి విలువ 5,790/- రూ ఉంటుందని అట్టి మద్యం పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది అని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న కటికే ఫయాజ్, కుమ్మరి లక్ష్మణ్ లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు అక్రమంగా మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ అలా చేస్తే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.



## రఘునందన్ రావు నామినేషన్‌కు భారీగా తరలిన బిజెపి శ్రేణులు

తూప్రాన్ ఏప్రిల్ 18( జనం సాక్షి):

మెదక్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు మెదక్లో నామినేషన్ వేస్తున్న సందర్భంగా తూప్రాన్ మనోహర్ మండలాల నుండి బిజెపి నాయకులు భారీగా తరలి వెళ్లారు. బైక్ ర్యాలీతో మెదక్ వెళ్లి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో జానకిరామ్ గౌడ్, మల్లేష్ చంద్రశేఖర్, మహేష్ గౌడ్, వేణు, నర్సోజి విట్టల్, సాయిబాబా, దుర్గ రాజు యాదవ్, నరేంద్ర చారి, సిద్దిరాములు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు

మల్దకల్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేషంపల్లి నర్సింహులు జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని, నిరుపేద ప్రజల సంక్షేమ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు శేషం పల్లి నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు తిమ్మప్ప, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, నాగేంద్ర యాదవ్, రాఘవేంద్ర భాస్కర్ యాదవ్, పెద్దొడ్డి రామకృష్ణ, తుమ్మల నర్సింహులు, డిఆర్, శ్రీధర్, నంబర్ నర్సింహులు, మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర

# బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

కృష్ణ ఏప్రిల్ 18 (జనం సాక్షి)

మండలం గుడెబల్లూర్ గ్రామంలో ఈనెల 22 నుండి 30 వరకు నిర్వహించడానికి శ్రీ స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు (సన్నాహక) సర్వం సిద్ధం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం వివిధ రాష్ట్రాల నుండి వచ్చె భక్తులకు అలాగే కృష్ణ మండలం పరిధిలోని పరిసర గ్రామాల ప్రజలు, అధిక సంఖ్యలో హాజరవుతారని కావున స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవ జాతర రథోత్సవం జరిగే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడానికి గాను పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయగలరని శ్రీవారి ఆలయ కమిటీ సభ్యులు, రథోత్సవం జరిగే సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా రథం చుట్టూ రోప్ పార్టీలతో, వచ్చిన భక్తులకు అన్నదానం, త్రాగునీరు, వసతి,సౌకర్యం, విద్యుత్ సరఫరా గురించి,సంబంధిత



అధికారులకు ఏర్పాటుకు కోరుతూ విన్నవించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండలం తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎండోమెంట్ అధికారి శేషచారి, ఎంపీటీసి వాకిటి నారాయణ, ఎంపిటిసి కోంకల్ వెంకటేష్, మాజీ ఎంపిటిసి గజ్జి.ఆంజనేయులు, బిజెపి జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారి, విరోజా, మిషన్ భగీరథ మంచినీటి సరఫరా అధికారులు, విద్యుత్ సరఫరా అధికారులు, పోలీస్ అధికారి,రజినీకాంత్, పూజారి వాసు, శ్రీవారి సేవకులు, దేవ స్థానిక భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి



మక్తల్ ఏప్రిల్ 18 (జనంసాక్షి)

పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై అబ్దుల్ ఖాదర్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా గురువారం సాయంత్రం మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన అడవి సత్యారం, అమ్మపల్లి గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కొరకు మరియు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని ఎస్సై తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రత భావం లేకుండా భరోసా కల్పిస్తామని ఎస్సై తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు, తది తరులు పాల్గొన్నారు.

## ఈనెల 22, 23న స్థాయి సంఘాల సమావేశం

జడ్పీ సీఈఓ కాంతమ్మ

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 18 (జనం సాక్షి)


ఈనెల 22, 23న గద్వాలలోని జిల్లా ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో జెడ్పి చైర్ పర్సన్ సరిత అధ్యక్షతన స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జెడ్పి సీఈవో కాంతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న మధ్యాహ్నం 12 గంటలకు ఐదవ స్థాయి సంఘం స్త్రీ, శిశు సంక్షేమం సమావేశం ఉంటుందన్నారు. 23న ఉదయం 11 గంటలకు రెండవ స్థాయి సంఘం గ్రామీణ అభివృద్ధి, మధ్యాహ్నం ఒంటిగంటకు ఒకటవ స్థాయి సంఘం ప్రణాళిక, ఆర్థిక, ఏడవ స్థాయి సంఘం నిర్మాణ పనులు సమావేశాలు నిర్వహించనున్నట్లు వివరించారు. సభ్యులు, సంబంధిత జిల్లా అధికారులు సకాలంలో సమావేశాల్లో పాల్గొనాలని కోరారు.

## ఇంటర్మీడియట్ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల అనుమతుల కొరకు రెన్యువల్ చేసుకోండి

షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి శ్వేత ప్రియదర్శిని

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 18 (జనం సాక్షి)

జిల్లాలో హాస్టల్ వసతి గల ఇంటర్మీడియట్ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల అనుమతుల కొరకు ఫ్రెష్, రెన్యువల్ చేసుకొనుటకు ఆయా యాజమాన్యాలు ఈనెల 18 నుంచి 27వ తేదీ వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి శ్వేతా ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ బీసీ, మైనారిటీ, దివ్యాంగుల ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె పేర్కొన్నారు.



## అరుణమ్మ నామినేషన్‌కు తరలిన బిజెపి శ్రేణులు

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డి.కే.అరుణమ్మ గురువారం నామినేషన్ వేసిన సందర్భంగా నారాయణపేట జిల్లా నుంచి బిజెపి శ్రేణులు భారీ ఎత్తున పాలమూరుకు తరలి వచ్చారు.అక్కడ జరిగిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు.జిల్లా కేంద్రం నుంచి పార్టీ సీనియర్ నేత నాగురావు నామాజీ, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు లక్ష్మి శ్యామ్ సుందర్, దళిత మో ర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి అపిరెడ్డి పల్లి, రాము వివిధ నాయకులు, కౌన్సిలర్లు ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు.

## బిజెపి మండల ఎన్నికల ఇంచార్జిల నియామకం

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట అసెంబ్లీ నియోజక వర్గంలోని 5 మండలాలకు నారాయణపేట మున్సిపాలిటీకి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జీలను నియమించినట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కోయిల్ కొండ మండల ఇంచార్జిగా ఎ.చెన్నారెడ్డి, దామరిగిద్ద ఇంచార్జిగా సత్య యాదవ్, మరికల్ ఇంచార్జిగా నర్సన్ గౌడ్, దన్వాడ ఇంచా ర్జిగా సుంకు ఉమేష్, నారాయణపేట మున్సిపాలిటీ ఉంచార్జిగా సత్య రఘుపాల్ ను జిల్లా బిజెపి ప్రభారీ సదానంద గౌడ, బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండు రెడ్డి, శ్రీనివాసులు వాటిని



నియమించినట్లు తెలిపారు. విరు పార్లమెంట్ ఎన్నికల వరకే ఇంచార్జులుగా కొనసాగుతారని తెలిపారు.

### ఈ నెల 20న దళిత పొలిటికల్ జేఏసీ పార్లమెంటు స్థాయి

## ముఖ్య నాయకుల సమావేశం

దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్ జయశంకర్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 18(జనం సాక్షి):




ఈ నెల 20 శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సింగిల్ విండో మీటింగ్ హాల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థాయి దళిత పొలిటికల్ జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహిస్తున్నట్లు దళిత పొలిటికల్ జేఏసీ చైర్మన్ జయశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి వివిధ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో నిర్ణయం తీసుకునే విధంగా కార్యాచరణ ఉంటుందని అన్నారు.

## వేసవి శిక్షణకు దరకాస్తుల ఆహ్వానం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా యువజన క్రీడాశాఖ ఆద్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 2024మే 1 నుంచి 31 వరకు 14 ఏళ్ల లోపు బాలబాలికలకు వివిద క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడాశాఖ అధికారి ఎస్. వెంకటేష్ ప్రకటనలో తెలిపారు. సీనియర్ క్రీడాకారులు, జాతీయ స్థాయి క్రీడాకారులు, వ్యాయామ ఉపాద్యాయులు తమ ప్రగతికి సంబందించిన ధ్రువపత్రాల కాపీలను జతపరచాలని, ఏదేని ఒక్క క్రీడకు మాత్రమే శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించగలిగే వారు క్రీడాంశం, ప్రదేశం, క్రీడా వివరములు, మొబైలు నెంబర్ దరఖాస్తులో తెలపాలని పేర్కొన్నారు. దరఖాస్తులు జిల్లా యువజన క్రీడల కార్యాలయం, మినీ స్టేడియం నారాయణపేట నందు ఏప్రిల్ 23 తేదీ లోగా సమర్పించాలని తెలిపారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9490409900ను సంప్రదించాలని సూచించారు.



## ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించండి

### ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ వినతి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట మండలం అపిరెడ్డి పల్లి రామదేవుని గుట్టపై వెలసిన రామాలయ అభివృద్ధికి నిధులు కేటాయించండనీ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డిని ఆలయ నిర్వాహకులు కోరుతూ వినతి పత్రం సమర్పించారు. గుట్టపైకి సిసి రోడ్డు నిర్మించాలని, అసంపూర్తి ఆలయం పూర్తి చేయడానికి, తాగునీటి వసతి కోసం సంపు నిర్మాణం, కళ్యాణ మంటపానికి, మిని ట్యాంక్ బండ్ ఏర్పాటుకు నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని ఒకే సారి కావని విడుతల వారీగా నిధులు కేటాయించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## ఘనంగా నందు నామాజీ జన్మదిన వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ప్రముఖ న్యాయవాది, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, బిజెపి జిల్లా లీ గల్ సెల్ జిల్లా కన్వీనర్ నందు నామాజి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బార్ అసోసియేషన్ కార్యాలయంలో నందునీ శాలువాలతో సన్మానించి మిఠాయి తినిపించి బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి గణపతి మేమెంటోను బహూకరించారు. అలాగే బిజెపి నాయకులు నందుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బార్ అససియేషన్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి సీనియర్ న్యాయవాదులు అబ్దుస్ సలీం, మల్లికార్జున్, ఆకుల బాలప్ప, న్యాయవాదులు రాజేశ్వర్ గౌడ్, రామచంద్రయ్య, నర్సింహులు, కుర్మన్న గౌడ్, విజయ్ నామాజీ, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న విగ్రహ ప్రతిష్టకు పిఠాధిపతుల రాక

### గురుపీఠం చైర్మన్ శివకుమార్ గౌడ్

**శివ్వంపేట ఏప్రిల్ 18 (జనం సాక్షి):**

శివ్వంపేట మండలం గూడూరు గ్రామ శివారులోని శ్రీ గురుపీఠం బాలాలయంలో శ్రీ దత్తాత్రేయస్వామి, షిరిడి సాయిబాబా విగ్రహాల ప్రతిష్ట శాస్త్రుల వెంకటేశ్వర శర్మ శ్రీ గురుపీఠం సర్వాధికార ట్రస్ట్ సభ్యులు నిర్ణయించిన విధంగా ఈనెల 24న చేయబడుతుందని గురుఫితం వ్యవస్థాపక చైర్మన్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలపై వివరించారు. శ్రీ దత్తాత్రేయ స్వామి అలాగే శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాలను బుధవారం ఉదయం 5 గంటలకు గూడూరు గ్రామంలో శివారు నుంచి సంకీర్తన ప్రారంభించి ఉదయం 6 గంటలకు శ్రీ గురు పీఠం ప్రాంగణంలోని బాలాలయంకు కు చేర్చబడుతాయని, ఈ కార్యక్రమానికి దత్త స్వరూపులు శ్రీ అవధూత గిరి మహారాజ్ దత్తగిరి ఆశ్రమం బర్దిపూర్ అదేవిధంగా





శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు మోహన్ రావుల ఆధ్వర్యంలో శ్రీసాయి దర్బార్ నాగారం వారి భక్త బృందం వేద పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. శ్రీ దత్తాత్రేస్వామి, శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాల ప్రతిష్ట పూజా కార్యక్రమం తర్వాత అభిషేక అష్టోత్తర గురుపాదుకా స్తోత్రం, పూజా కార్యక్రమం తర్వాత శ్రీ దత్తాత్రేయ మహా స్వామి అలాగే శ్రీ షిరిడి సాయిబాబా మూల మంత్రాలతో త్రిమూర్తుల అవతారమైన జ్ఞానప్రదాత దత్తాత్రేయ స్వామి రుద్ర హవనం నిర్వహించబడుతుందని శివకుమార్ గౌడ్ పేర్కొన్నారు. శ్రీ గురుహారతితో సహా శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి ఉంటుందని ఆ తదుపరి భక్తులందరికీ తీర్థప్రసాద, బాబా విభూతి వితరణ, అనంతరం అన్నదానం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ గురు పీఠం చాటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ కరకములచే నిర్వహించిన శిలాన్యాస చిత్రమాలిక వార్తలతో కూడిన శ్రీ గురు వైభవం పుస్తక ఆవిష్కరణ, భవిష్యత్తులో శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ నిర్మిస్తున్న శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతానం, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల గురించి భక్తులందరినీ సమిష్టిగా దేవాలయ నిర్మాణంలో భాగాస్వాములను చేయడానికి కొన్ని కార్యక్రమాలను ప్రకటించబడతాయని శివ కుమార్ గౌడ్ తెలిపారు. కాబట్టి మండలంలోని భక్తులందరూ విచ్చేసి శ్రీ గురుదేవుల ఆశీస్సులు పొందగలరని శ్రీ గురుఫితం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యావత్తు సమాజానికి ఆహ్వానం పలుకుతున్నా మన్నారు.

## దామోదర రాజనరసింహని మర్యాద పూర్వకంగా కలిసిన పులిమామిడి రాజు

**సదాశివపేట ఏప్రిల్ 18 (జనం సాక్షి):**

గత వారంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా మర్యాదపూర్వకంగా సంగారెడ్డి పట్టణంలో తన నివాసంలో మన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహని పులిమామిడి రాజు కలిసి వారిని శాలువాతో సన్మానించారు. మంత్రి గారు పులిమామిడి రాజుకు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు అభినందనలు తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు సూచించడం జరిగింది. దీనికోసం కార్యకర్తలను బలోపేతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న 6 గ్యారంటీ పథకాలను ప్రతి ఓటరుకు తెలియపరచి ఓటర్లను చైతన్య పరచి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి రమేష్, కృష్ణ, పీఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, చిన్న, తాలెల్మ రాము, నల్ల సాయి కిరణ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.





## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

**మల్దకల్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం జరిగినమల్దకల్ గ్రామానికి చెందిన దామ రామలింగేశ్వర కుమారుడు శ్రీకాంత్ వివాహ వేడుకలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి పాల్గొన్నారు. ఎమ్మెల్యే సతీమణి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటన్న, నాయకులు నరేందర్ రెడ్డి రవీందర్ గౌడ్, దామరామకృష్ణ దామలక్ష్మీనారాయణ, వెంకటేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తే మెట్టేలా అందజేసిన ప్రముఖ సేవకులు బండారి గంగాధర్

**శివ్వంపేట ఏప్రిల్ 18 జనంసాక్షి :**



మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి దశరథ ల కూతురు అనూష వివాహానికి గురువారం ప్రముఖ సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్ దంపతులు హాజరై వివాహానికి ముందుగానే పెళ్లి కుమార్తె కు పుస్తే మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా బండారి గంగాధర్ మాట్లాడుతూ తన సంపాదనలో కొంత భాగాన్ని ఇలా సేవా కార్యక్రమాలకు వినియోగించినప్పుడే తనకు సంతృప్తి లభిస్తుందన్నారు. భవిష్యత్తులో బిజీఆర్ యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సామాజిక సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుడతానన్నారు. ఈ కార్యక్రమంలో బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నాగేష్, పెద్దపులి సతీష్, బండారి నాగేష్, అందే నర్సింలు, బండారి సాయి కిరణ్, గుర్రాల భూపాల్, పెంటమ్మ, రాజు, సంతోష్ గ్రామ పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ ఎన్నికల్లో బీజేపీకే పట్టం కడతాం

**శివ్వంపేట ఏప్రిల్ 18 (జనం సాక్షి):**

శివ్వంపేట మండలంలోని భీమ్లాతాండ గ్రామ పంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేనీ రఘునందన్ రావుకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో గురువారం ముమ్మారంగా ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ మన దేశానికి రాష్ట్రపతిగా ఒక గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేయడం జరిగిందని, అలాగే సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయంను నిర్మించి, గిరిజనుల అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈసారి మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓట్లు వేసి రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపిస్తామని గిరిజనులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాజు నాయక్, నాయకులు శంకర్ నాయక్, నవీన్ నాయక్, శంకర్, భీమా పాల్గొన్నారు.



## కాషాయమమైన మహబూబ్ నగర్ పురవీధులు

మొదటి పేజీ తరువాయి..

ముందుగా డీకే అరుణ తన నివాసంలో గోమాత పూజలు చేసి నామినేషన్ వేసేందుకు ఇంటి నుంచి బయల్దేరి కాటన్ మిల్లు ప్రాంతంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని స్వామి వారి పాదాల చెంత నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా అర్చకులు ఆమెకు స్వామివారి ఆశీర్వాదాలు ఉండాలని ఆశీర్వదించి, తీర్థప్రసా దాలు అందజేశారు. అశేషంగా తరలివచ్చిన అభిమానుల కోలాహం నడుమ కాటన్ మిల్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి కలెక్టరేట్ ఆఫీస్ వరకు భారీగా బైక్ ర్యాలీగా బయల్దేరి వెళ్లి ఎన్నికల అధికారి, కలెక్టర్ రవినాయక్ కు రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్, ఎమ్మెల్సీ రవీందర్ రెడ్డి తోకలిసి డీకే అరుణ తన నామినేషన్ పత్రాలు సమర్పించారు.

## అక్రమ వెంచర్లపైన చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

మామూళ్లకు లొంగి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డీసీపీఐ పార్టీ డిమాండ్ చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి బాబా నగర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి రవాణా చేస్తున్న మూడు టిప్పులు సీజ్

**తూప్రాన్ ఏప్రిల్ 18(జనం సాక్షి):**



అక్రమ మట్టి రవాణా చేస్తున్న మూడు టిప్పర్‌లు సీజ్ చేసినట్లు మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. మండలంలో బుధవారం అర్ధ రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న మూడు టిప్పర్ లను మనోహరాబాద్ శివారులో పట్టుకొని సీజ్ సీజ్ చేసినట్లు తెలిపారు. మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ మట్టి రవాణా చేసినట్లయితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటా మనీ ఆయన హెచ్చరించారు.



## కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి వలసలు

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంనికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం రోజున రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి చేతులమీదుగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీరంగాపూర్ జడ్పీటిసి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీరంగాపురం టిఆర్ఎస్ పార్టీ నాయకులు బహుజన రమేష్ వెంట 30 మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. నాగమ్మ గారి గోపాలు, బిసమ్మ గారి చిన్న చంద్రయ్య ,జమ్మన్న గారి రామస్వామి , జమ్మన్న గారి నరసింహ ,నాగమ్మ గారి కృష్ణయ్య, ట్రాక్టర్ బీసన్న, జమ్మన్న గారి రాములు, భగవాన్తు ఆంజనేయులు, సురేష్, ధర్మరాజు, శ్రీను, ఈశ్వర్, అనంతపురం కురుమన్న, జల్లాపురం అబ్బులు, రంగస్వామి జన్నంపల్లి జ్యోతి, జల్లాపురం బోక్కలమ్మ ,నిర్మల, బీసన్న గారి సుగుణ, లక్ష్మి, జమ్మన్న గారి శాంతమ్మ, ఈ కార్యక్రమంలోమండల గౌరవ అధ్యక్షుడు ఈశ్వరయ్య పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కారుపాకుల వెంకటరాముల యాదవ్ శ్రీరంగాపూర్ వార్డు మెంబర్ మద్దిలేటి శ్రీరంగాపూర్ టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ విడుదల నామినేషన్లు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు గురువారం ఏప్రిల్ 18 నోటిఫికేషన్ వెలువడింది. మొదటి రోజు నుండే నామినేషన్ల పర్వం ప్రారంభం అయ్యింది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఈ నెల 25గా నిర్ణయించారు. ఈ నెల 26న నామినేషన్ల పరిశీలన, 29 ఉపసంహరణ గడువు ఉంటుంది. మే 13న పోలింగ్ జరగనుండగా, జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఏ సంస్థ, ఏ వ్యక్తి ఎన్నిక లకు సంబంధించి ఎలాంటి సర్వేలు వెల్లడించ కూడదు. ప్రీ -పోల్ సర్వే కానీ, ఒపీనియన్ పోల్ సర్వే కానీ, అంశాల వారీ సర్వే కానీ ఎలాంటి సర్వే వెల్లడించకూడదు. జూన్ 1న మాత్రం ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించడానికి ఎన్నికల సంఘం అనుమతించిందని ఎన్నెనికల అధికారులు చెప్తున్నారు.

### ఎవరి ధీమా వారిదే

జిల్లాలో ఒక్క పార్లమెంటు స్థానానికి జరుగుతున్న ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం గురువారం ప్రారంభమైంది. అభ్యర్థులు అట్టహాసంగా తమ నాయకులతో కలిసి ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు నామినేషన్ దాఖలు చేస్తున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు ప్రధాన నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో తమ పార్టీదే విజయం అంటూ ఎవరిదీమా వారు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి నామినేషన్ దాఖలు చేసే సమయంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు. బిజెపి అభ్యర్థి పోతుగంటి బరత్ ప్రసాద్ నామినేషన్ వేసే సమయంలో జక్క రఘునందన్ రెడ్డి దిలీప్ కుమార్లు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే మిగతా అభ్యర్థులు శుక్రవారం తమ నామినేషన్లు దాఖలు చే సే అవకాశాలు ఉన్నాయి.

# అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన మోదీ

మొదటి పేజీ తరువాయి..

దేశ ప్రధానమంత్రుల్లో ఫెయిలూర్ ప్రధానిగా మోదీ నిలిచారని ఆయన ఎద్దేవాచేశారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లూ అంటూ బీజేపీ ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నదని, 150 కి మించి గెలవలేని పరిస్థితి ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో 10 సీట్లు రావని, నార్త్ రాష్ట్రాల్లో బీజేపీ నిలబడలేని స్థితిలో ఉదన్నారు. దేశంలోని ప్రజలందరూ మోదీని ఓడగట్టడానికి సిద్ధంగా ఉన్నరన్నారు. 300 కు పైగా సీట్లతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నదని ఆయన జోష్యం చెప్పారు. సాధించనుందని తెలిపారు. 19 వ తేదీ శుక్రవారం మహబూబ్నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని, కాంగ్రెస్కు మద్దతుగా పార్లమెంట్ పరిధిలోని గిరిజనులు, ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు 80 శాతం గిరిజనులు ఓట్లు వేశారని, ఎంపీ ఎన్నికల్లో 90 శాతం ఓట్లు వేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ లింగంనాయక్, రాష్ట్ర కన్వీనర్లు గోపాల్ నాయక్, గంగ్యానాయక్, జిల్లా కోఆర్డినేటర్ రాంచందర్ నాయక్, పట్టణ అధ్యక్షులు రవినాయక్, మండల అధ్యక్షులు తులసిరాం నాయక్, నాయకులు శంకర్ నాయక్, శ్రీనునాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు గెలిస్తే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందా

**వనపర్తి బ్యూరో ఏప్రిల్18(జనం సాక్షి)**

చిట్యాల గ్రామంలో మండల ఉపాధ్యక్షుడు కాటమొని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి, వనపర్తి మండల ఇంచార్జ్ పెద్దిరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ గెలవడం కోసం అబద్దపు హామీలు ఇచ్చిందని, ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తా అన్నారు.. ఇచ్చారా? లక్షరూపాయలతో పాటు కళ్యాణలక్ష్మికి తులం బంగారం ఇస్తా అన్నారు...ఇచ్చారా?. రైతుకు 15000 ఇచ్చారా? కేసీఆర్ కలక్ష రూపాయల రుణమాఫీ చెయ్యలేక పోయారు. మరి రేవంత్ 2 లక్షల రుణమాఫీ కోసం 34 వేల కోట్లు ఒకే సంవత్సరంలో ఇవ్వగలరా? జీరో కరెంటు బిల్లు హామీ అమలయ్యిందా? ఇవన్నీ అమలుచేయమంటే కేసీఆర్ చిప్ప చేతికిచ్చాడంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తూ పార్లమెంట్ ఎన్నికలకై రేవంత్ మళ్ళీ కొత్త అవతారం ఎత్తారని 17 సీట్లు గెలిస్తే అన్నీ అమలు చేస్తా అంటే,మనం తెలంగాణలో గెలిపిస్తే 40 సీట్లున్న కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందా? మోకాలికి బోడగుండుకు ముడి పెట్టి మాట్లాడుతున్నారు. ఎంపీ ఎన్నికలకు రేవంత్ ఇచ్చిన హామీలకు ఏమీ సంబంధం లేదని కాంగ్రెస్‌కి ఓటు వేస్తే దాని విలువ జీరో నేనని పేదవాళ్ల బ్రతుకులు మరింత బాగుపడాలంటే.. సుస్థిర పాలన కొనసాగాలంటే..



అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భరత్ ప్రసాద్‌కి నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడాలని అభ్యర్థించారు. ప్రచారంలో మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు జంగిడి బాలరాజు, పరిక శ్రీనివాసులు, బూత్ కమిటీ అధ్యక్షులు జంగిడి యాదగిరి, దేశినేని భాస్కరరావు, చెంబుల రమేష్, బివిల్ఏలు గుటగాడి ఆంజనేయులు, వాకిటి అనిల్ కుమార్, పెద్ద ముక్కుల వెంకటేష్, మండ్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## రామలింగేశ్వర ఆలయంలో మహా అన్నదానం

**చేర్యాల ఏప్రిల్ 18 (జనం సాక్షి):**

చేర్యాలలోని శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా పోసిన ఓడి బియ్య ముతో గురువారం భక్తులకు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమం శ్రీ వాయునందన వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ ప్రతినిధులు మంచాల కొండయ్య, అంబటి సిద్దయ్య గౌడ్, కొరుకొప్పుల మదుసాగర్ గౌడ్,ఇలిటం పెంటయ్య గౌడ్, తేరాల రాజు, జమాల పురం రమేష్ వెంకటేష్, బూరుగు సత్యనారాయణ, ఏ.బిక్ష పతి, కె.సిద్దుగౌడ్, పి.రాజేష్, బి.మురళి, అల్లాడి జగదేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**వెల్దుర్తి ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

వెల్దుర్తి మండలంలోని పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రఘునందన్ రావు సమక్షంలో బిజెపి కండువా కప్పుకోవడం జరిగింది. దేశం అభివృద్ధి చెందాలంటే అది కేవలం బిజెపి ప్రభుత్వం తోని సాధ్యపడుతుందని వెల్దుర్తి మాజీ ఉపసర్పంచ్ కర్రె వెంకటేశం అన్నారు బుధవారం రోజున ఆయనతోపాటు ఆరెగూడెం శెట్టిపల్లి కలాం గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు రఘునందన్ రావు సమక్షంలో బిజెపి పార్టీలోకి చేరడం జరిగింది రానున్న రోజుల్లో మెదక్ పార్లమెంట్ నుండి రఘునందన్ రావు గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం అయిందన్నట్లు ప్రజల్లో నరేంద్ర మోడీ చరిష్మా కనబడుతున్నట్లు వారు అన్నారు.

## మెదక్ పార్లమెంటు స్థానానికి 5 నామినేషన్ దాఖలు

**మెదక్ బ్యూరో ఏప్రిల్ 18(జనం సాక్షి)**



కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు తరపున మెదక్ ఎంఎల్‌వీ రోహిత్ రావు,ఆవుల రాజి రెడ్డి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి అభ్యర్థి ఎం రఘునందన్ రావు నామినేషన్ ఒక సెట్ వేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా చిక్కు పల్లీ నవీన్ కుమార్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు.తెలంగాణ ప్రజా శక్తి పార్టీఅభ్యర్థిగా దొడ్డ వెంకటేశం 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.



## వైభవంగా దుర్గమ్మకు బండ్ల ఊరేగింపు

**అల్లాదుర్గం ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామంలో దుర్గమ్మకు గురువారం బండ్ల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగు రంగులతో అలంకరించిన ఎడ్ల బండ్లను డప్పు వాయిద్యాలు, బ్యాండ్ మేలాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా దుర్గమ్మకు ప్రదక్షిణ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలు భారీసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

### జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సునీల్ కుమార్ రాజ్ వాన్ష్ ఐఆర్ఎస్

**మెదక్ బ్యూరో ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

సాధారణ ఎన్నికలు 2024 లో భాగంగా జిల్లా వ్యయ పరిశీలకుడు గురువారం జిల్లాలోని నర్సాపూర్ (గ్రామం ,మండలం)లోని మల్లన గుడి ,శివం పెట్ మండలంలోని శెభాష్ పల్లీ రోడ్డు, హత్నూర మండలం మల్కాపూర్‌లలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్ పోస్టులనును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతివాహనంను ఖచ్చితంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చెక్ పోస్టుల వద్ద గల సిసి కెమెరాలు 24 గంటలు పని చేయాలని, వాటిని కూడా పరిశీలించాలని, సాంకేతిక లోపాలు తలెత్త కుండా చూసుకోవాలని అన్నారు. చెక్ పోస్టు రికార్డ్ లను పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. పరిశీలకుడి వెంట నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, నర్సాపూర్ తహసిల్దార్ కమలాద్రి, శివంపేట తాసిల్దార్ శ్రీనివాస చారి, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**దౌల్తాబాద్ ఏప్రిల్ 18(జనం సాక్షి)**

అగాపే ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయూత భూంపల్లి లో చర్చి పాస్టర్ బాధ్యతలు నిర్వహిస్తున్న బాణాల దాసు తండ్రి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే దినకర్మ చేయడానికి ఆర్థికంగా లేదన్న విషయాన్ని ట్రస్ట్ సభ్యులు గమనించి గురువారం బాధిత కుటుంబానికి ఆగాపే ట్రస్టు 15,000 వేల రూపాయలు 25 కిలోల బియ్యం అందించడం జరిగింది. అంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలను గతంలో ఆర్థిక సాయం చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. హిందువులు, ముస్లింలకు క్రైస్తవుల తేడా లేకుండా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఇక ముందు ముందు భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవలను చేయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్రా నవీన్ కుమార్, దొమ్మాట నర్ర రాజేందర్, దొమ్మాట రాగి ప్రభు, ముత్యంపేట రాకేష్, నరేష్ ,శ్రీనివాస్, దివాకర్ ,జ్ఞన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేతన సవరణ జీవో నెంబర్ 21 తక్షణమే అమలు చేయాలి

**వీపనగండ్ల ఏప్రిల్ 19 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తక్షణమే గత ప్రభుత్వ హాయంలో కుట్రపూరితంగా ఆగిపోయిన వేతన సవరణ జీవో 21ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గురువారం వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ విభాగాల కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన పి.సురేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులు అనేక పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వం కార్మికుల వేతనాలకు సంబంధించిన జీవో నెంబర్ 21 నుండి 25 వరకు విడుదల చేసిందని ఈ జీవో ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు 20,000 సెక్యూరిటీ సిబ్బందికి 24 వేల రూపాయలు సూపర్వైజర్ కార్మికులకు 26వేల రూపాయలు పెరుగుతాయని కానీ అప్పటి కేసీఆర్ ప్రభుత్వం దొడ్డి దారిన ప్రైవేటు ఆసుపత్రులు కంపెనీల యాజమాన్యాలతో తప్పుడు దరఖాస్తులు పెట్టించి గెజిట్ అయిన జీవో 21ని సైతం నిలిపివేసిందని దీనితో కార్మికులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 2012 నుండి అసంఘటిత రంగ కార్మికులకు వేతనాలు సవరించలేదని గుర్తు చేశారు. పిఆర్సి జీవో



నెంబర్ 60 ప్రకారం ప్రభుత్వాసుపత్రిలో కొత్త టెండర్లు పిలిచి కార్మికులకు 15600 రూపాయల వేతనాలు అందిస్తామని పైకి చెప్పినా టెండర్ గైడ్లైన్స్ లో కార్మికుల పొట్ట కొట్టే విధంగా అనేక తప్పుడు పద్ధతుల్లో కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరే విధంగా అంశాలను చేర్చి కార్మికులకు నోటికాడి ముద్దను అందకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## అర్‌యస్ ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా బిఆర్ఎస్ పట్టణ కమిటీ ప్రచారం

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 18 (జనం సాక్షి)**

నాగర్ కర్నూలు పార్లమెంట్ ఎన్నికలలో స్థానిక బిఅరెస్ అభ్యర్థి, విద్యావంతుడు,మన ప్రాంత సమస్యల పట్ల అవగాహన కల్గిన ప్రజా సేవకు అంకితం అయిన అర్‌యస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పట్టణ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం గురువారం హనుమాన్ టేకిడి నందు బాలాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు ప్రారంభించి బజారు హమాలీ సంఘసభ్యులను కలసి మరియు కమాన్ చౌరస్తా నందు వ్యాపారులను కలసి ప్రవీణ్ కుమార్‌నీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, అధికార ప్రతినిధి గట్టు యాదవ్, వాకిటి. శ్రీదర్, మాజీ



గ్రంథాలయ ఛైర్మెన్ బి.లక్ష్మయ్య, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు. కృష్ణ, కంచె. రవి,నాయకులు ఉంగలం తిరుమల్, స్టార్ రహీమ్, సయ్యద్. జమేల్, నందిమల్ల రమేష్, సూర్యవంశం గిరి, జోహేబ్ హుస్సేన్, పాషా, వహీద్, పుష్పక్, తోట శ్రీను, ఇంతియాజ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం తడిచిపోకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ యం. నగేష్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్18 (జనంసాక్షి)**



అకాల వర్షం వస్తె ధాన్యం తడిచిపోకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ యం. నగేష్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పెద్దమందడి మండలంలోని వెల్టూరు గ్రమామం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షం వస్తె ధాన్యం తడిచిపోకుండా వెనువెంటనే మిల్లులకు తరలించాలని మిగిలిన వాటిపై టార్పాలిన్‌లు కప్పి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వెల్టూర్, చిల్కటొని పల్లి, ముందరి తాండా, గోపాల్ పేట మండలంలోని బుద్ధారం, పోలికేపహాడ్, తాడిపర్థి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ రోజున అవసరమైన మౌళిక సదుపాయాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు.

## మహబూబ్ నగర్‌లో బీఆర్ఎస్‌కు బీటలు

### 23వ వార్డు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహబూబ్ నగర్ జిల్లాలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు చెల్లాచెదరయ్యారు. దీంతో మహబూబ్ నగర్ లో బిఆర్ఎస్ కోటకు బీటలు పారినట్లు చెప్పవచ్చు. 23 వార్డుకు చెందిన బిఆల్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎల్లంగారి భరత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎసచ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, డీలర్ శ్యాం సుందర్, ఎల్లంగారి రవి కుమార్, షకీల్, శివ, అనిత తదితరులున్నారు.

## భూ వివాదంలో ముక్రం ఖాన్‌పై దాడి

**తూప్రాన్ ఏప్రిల్ 18( జనం సాక్షి):**

మాసాయిపేట్ మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామపంచాయతీ లో భూతగాదాలలో తిమ్మాయపల్లికి చెందిన ముక్రం ఖాన్‌పై దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ముక్రమ్ ఖాన్ సర్వే నంబర్ 340 341లో ఎకరా 16 గుంటలు భూవివాదం కోర్టులో నడుస్తుండగా అక్రమ ఖాన్ ముజాహిద్ నజీమ్ మోసిన్ మరికొందరు దాడి చేశారని ముక్రం ఖాన్ తెలిపారు. ముక్రమ్ ఖాన్ దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చేగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## వడదెబ్బ చికిత్సకై జనరల్ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఏర్పాటు

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె సుధాకర్ లాల్

**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 18(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ హీట్వేవ్ పెరుగుదలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఏర్పాటును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె సుధాకర్ లాల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరంటెండెంట్ తో కలిసి పరిశీలించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ, జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సన్ స్ట్రోక్కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వేడిగాలులు, ఎండలవల్ల సమస్యలు ఎదురైతే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూరింటెండెంట్, ప్రోగ్రామ్ అధికారి డా. సాయినాథ్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.